ప్రజాశక్తి
ఆదివారం 12 నవంబర్ 2023 8 పేజీలు
గుంటూరు పల్నాడు

దీపావళి సందడి

- మార్కెట్‌లలో పెరిగిన రద్దీ
- భారీగా బాణసంచా కొనుగోళ్లు
- కిటకిటలాడిన మాల్స్, మిఠాయి, వస్త్ర దుకాణాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దీపావళిని పురస్కరించుకుని శనివారం గుంటూరు, పల్నాడుజిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో మార్కెట్‌లు కళకళలాడాయి. వస్త్ర, మిఠాయిలు, బేకరిలు,పండ్లు, బంగారం, భారీ మాల్స్, బాణ సంచా దుకాణాలు కొనుగోలు దారులతో రద్దీగా కన్పించాయి. వరస శెలవులు, పండగ కూడా కావడంతో కొనుగోలు దారులు పెద్ద ఎత్తున మార్కెట్‌లకు తరలివచ్చారు. అన్ని రకాల వస్తువులు లభించే మాల్స్‌లో రద్దీ విపరీతంగా ఉంది. శనివారం సాయంత్రం సరుకులను ఎంపిక చేసుకుని బిల్లుల కోసం గంటకుపైగా క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి మాల్స్‌లో కన్పించింది. గుంటూరు,నర్సరావుపేట, తెనాలి వంటి ముఖ్యమైన పట్టణ ప్రాంతాల్లో ప్రజలు వస్తువుల కొనుగోలుకు మార్కెట్లకు తరలి వచ్చారు. ప్రధానంగా బాణ సంచా కొనుగోలు గత రెండేళ్ల కంటే ఈ ఏడాది బాగా పెరిగింది. ప్రధానంగా ఉద్యోగులు, వ్యాపారులు, ఉన్నత వర్గాలకు చెందిన వారు ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేయడం కన్పించింది. సామాన్యులు, రైతులు ఆర్థిక ఇబ్బందులతో పండగకు నామమాత్రం ప్రాధాన్యత ఇచ్చారు. బాణా సంచా దుకాణాల్లో ధరలపై నియంత్రణ లేదు. దీంతో వ్యాపారులు ఇష్టానుసారంగా వసూలు చేశారు. దీపావళి సరుకుపై ఎంఆర్‌పిపై 50 నుంచి 80 శాతం రాయితీ ఉందని చెబుతుండటంతో వినియోగదారులు ఏమి మాట్లాడలేకపోతున్నారు. ఆయా కంపెనీలు మూడు నాలుగేళ్లకు సరిపడా ముందస్తుగానే అదనపు ఎంఆర్‌పి ముద్రించి హోల్ సేల్ దుకాణాల వారికి విక్రయించడం కొన్ని ఏళ్లుగా జరుగుతున్నాయి. రిటైల్ వ్యాపారులు తమకు లభించిన ధర కన్నా 100 నుంచి 150 శాతం లాభంతో ధరలు నిర్ధారించడం పరిపాటిగా మారింది. దీంతో ఈధరల విషయంలో ఎవరి ఇష్టం వారిదే. అధికారులకు నియంత్రణ లేదు. పిల్లల కోసం తల్లిదండ్రులు బాణ సంచా దుకాణాలకుపెద్ద ఎత్తున తరలిరావడం కన్పించింది. అతి తక్కువగా రూ.వెయ్యి కొనుగోలు చేస్తే చిన్నారులు సంతృప్తి చెందే పరిస్థితి లేదు. ధనికులు, బడావ్యాపారులు, అధికారులు మాత్రం రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు కొనుగోలు చేస్తున్నారు. ధర ఎంత అయినా పిల్లల తృప్తి కొసం కొనక తప్పదని తల్లిదండ్రులు పలువురు అభిప్రాయపడ్డారు. ఎక్కువ సరుకు కొనుగోలు చేసే వారు తమిళనాడు నుంచి తెప్పించుకుంటున్నారని స్థానిక వ్యాపారులు తెలిపారు. పండగకు వర్షం మిఠాయిలు, వస్త్ర దుకాణాల్లో గతంలో కన్నా రద్దీ కొంత మేరకు పెరిగింది. మూడు రోజులు శెలవులు కావడంతో ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి బంధువుల ఇళ్లకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో రైల్వే స్టేషన్లు, గుంటూరు బస్టాండ్ కొంత మేరకు రద్దీగా కన్పించింది. ఇతర ప్రాంతాల నుంచి గుంటూరుకు కొంత మంది వస్తుండగా ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారితో బస్సులు కిటకిటలాడాయి. జిల్లాలోని బాణా సంచా దుకాణాల నుంచి వివిధ శాఖల అధికారులు వత్తిడి చేసి అనధికారికంగా కొంత సరుకు తీసుకువెళ్లినట్టు విమర్శలు వచ్చాయి. మునిసిపల్, పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ తదితర విభాగాలకు ఏటా ఇచ్చినట్టే ఈఏడాది కూడా తప్పలేదని వ్యాపారులు వాపోయారు.

గుంటూరులో రద్దీ

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వాపమక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

వామపక్షాల ఆధ్వర్యంలో గుంటూరులో నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

పాలస్తీనా దేశాన్ని ప్రపంచ పటంలో లేకుండా చేయటానికి, ఆదేశ ప్రజలు, మహిళలు, పిల్లలపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ దాడులను దేశ ప్రజలు ఖండించాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. పాలస్తీనాపై దాడులను నిరశిస్తూ శనివారం స్థానిక శంకర్‌విలాస్ సెంటర్‌లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధానంతరం అమెరికా కుట్రతోనే పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయిల్ దేశం ఏర్పడిందని అన్నారు. కానీ మొదటి నుండి పాలస్తీనా భూభాగంలో పాలస్తీనియులే జీవిస్తున్నారన్నారు. గత 70 సంవత్సరాలుగా అమెరికా ప్రోద్బలంతో ఇజ్రాయిల్ పాలస్తీనా

2లో

తాడేపల్లిలో మైకు ప్రచారం ప్రారంభించిన సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

15న విజయవాడలో సిపిఎం ప్రజారక్షణ భేరీ సభ

జయప్రదం చేయాలని వాడ వాడలా సిపిఎం నాయకుల విస్తృత ప్రచారం 5లో

మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

టపాసులు కాల్చేప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

పల్నాడు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

2లో

టపాసులు కాల్చేప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

పల్నాడు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

దీపావళి పండుగను పల్నాడు జిల్లా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. బాణాసంచా కాల్చే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలు బాణాసంచా కాల్చే సమయంలో పెద్దలు తప్పనిసరిగా ప్రక్కన ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.పర్యావరణ కాలుష్య రహిత, ప్రజాహిత, ప్రజలకు ఇబ్బందులు లేకుండా దీపావళి పండగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. పల్నాడు ప్రజలకు ఉద్యోగులకి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

పౌష్టికాహారం కిట్ల అందచేత

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

స్వచ్ఛంద సేవ సంస్థలు ముందుకు వచ్చి చిన్నారులకు పౌష్టికహారం, భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సుశత హాలు లో ప్రాణంతకమైన వ్యాధి కి గురైన చిన్నారులకు, తల్లితండ్రులకు పౌ ష్టికహారం ఏ ఆర్ టి సెంటర్ ఆధ్వర్యంలో జరిగింది. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తో పాటు సమాజ హితం కోరే దాతలు ఆర్థిక సహాయం చేస్తున్నారని ఆయన చెప్పారు. సమాజ సేవ చేయడం కూడా అదష్టం గా భావించాలన్నారు. చిన్నారులకు ఆయన పౌష్టికాహార కిట్లను అందచేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ రవి, సత్యనారాయణ, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

నేడు జీర్ణకోశ సమస్యలపై ఆరోగ్యసభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన సంస్థ ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా నేడు ఉదయం 11 గంటలకు స్థానిక అరండల్‌పేట 15/1లోని అవగాహన కార్యాలయంలో జీర్ణకోశ వ్యాధులు-చికిత్స అనే అంశపై ఆరోగ్యసభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ ఎంఎస్ఆర్ హర్షవర్ధన్ ప్రధాన వక్తగా పాల్గొంటారని, కావున ఆరోగ్యాభిలాషులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

తెలుగు సాహిత్య సముద్ధారకుడు సి.పి. బ్రౌన్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో సి.పి.బ్రౌన్ 225వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాటక రచయిత డాక్టర్ బి.వి.రామ్‌కుమార్ మాట్లాడుతూ సిపి బ్రౌన్ రాత్రింబవళ్లు తెలుగు భాషా సాహిత్యాలే ఊపిరిగా జీవించాడని, తెలుగు సారస్వతానికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. బ్రౌన్‌కి ఆయన నిఘంటువులు విశేష కీర్తి తెచ్చి పెట్టాయన్నారు. ఇంగ్లీషు తెలుగు నిఘంటువు, మిశ్రభాషా నిఘంటువు ఆయన పండిత గరిమకు పరిశోధన పటిమకు సాక్ష్యాలుగా నిలుస్తాయన్నారు. కళాసౌద అధ్యక్షుడు బిళ్ళా అశోక్ మాట్లాడుతూ తెలుగు భాషకు బ్రౌన్ చేసిన సేవలలో ప్రముఖంగా చెప్పకోవలసింది తాళపత్ర గ్రంధాల సేకరణ, ఆవిష్కరణ అన్నారు. తెలుగు సాహిత్యంలో బ్రౌన్ ముద్రపడని ప్రాచీన కావ్యాలు లేవనటం అతిశయోక్తి కాదన్నారు. ఇతిహాసాలు,పురాణాలు, ప్రబంధాలు,శతకాలు,వీరగాథలు కదా కావ్యాలు,వచన రచనలు, ధర్మశాస్త్ర గ్రంధాలు ఇలా ఎన్నో బ్రౌన్ చలవతో ప్రజల చెంతకు చేరాయన్నారు. కార్యక్రమంలో సంగీత విద్వాంసులు వి.కే.డి మల్లేశ్వరరావు, హాస్య వల్లరి కోఆర్డినేటర్ వి.వి.రావు, సాయిబాబు, కోటిరెడ్డి, నారాయణయ్య, విజయ మాధవి తదితరులు పాల్గొన్నారు.

పాలవెల్లువలో రూ.2887 కోట్లు అవినీతి

జనసేన పిఎస్‌సి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

14 నుండి ప్రభుత్వ అవినీతి చిట్టాలపై ప్రచారం

ప్రజాశక్తి - తెనాలి

సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్

పాలవెల్లువ పథకంలో రూ.2887 కోట్ల అవినీతి నూటికి నూరు శాతం నిజమని, రూ.738 కోట్ల సబ్సిడీని సైతం దారి మళ్ళించారని జనసేన పి ఎస్ సి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక బోస్ రోడ్డులోని జనసేన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 2న పాలవెల్లువ పథకంలో అవినీతిని ఆధారాలతో సహా బయట పెడితే, ఎట్టకేలకు స్పందించిన ఆ శాఖ మంత్రి వ్యక్తిగత, రాజకీయ విమర్శలతో తిప్పికొట్టే ప్రయత్నం చేయటం సిగ్గుచేటన్నారు. వాస్తవానికి ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన 3.94 లక్షల పాడిపశువులను కొనుగోలు చేసి ఉంటే, ప్రభుత్వ లక్ష్యం ప్రకారం 22 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరిగేదని, మహిళలు మినీ డైరీలు నిర్వహించుకుని తద్వారా ఆర్థికంగా స్థిరత్వం పొందే వీలు ఉండేదన్నారు. కేవలం అమూల్ డైరీ కోసం 2.72 లక్షల లీటర్ల పాల సేకరణ చేస్తున్నట్లు మంత్రి గొప్పగా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం సమర్పించిన తొమ్మిది పేజీల నివేదికలో ఒకసారి కొనుగోలు చేసిన పాడిపశువులనే పదేపదే కొనుగోలు చేసినట్లుగా ఉందని స్పష్టం చేసిన విషయాన్ని మంత్రి గుర్తించాలన్నారు. క్షేత్రస్థాయిలో 8వేల పాడి పశువులకు మించి కొనుగోలు చేసిన దాఖలాలు లేవన్నారు. పాడి పశువుల కొనుగోలులో ఏ జిల్లా నివేదికైనా బయటపెడితే చర్చకు సిద్ధమని చెప్పారు. ఈనెల 14 నుంచి నిర్వహించే ప్రతి సమావేశంలో ప్రభుత్వ అవినీతిని ఆధారాలతో సహా ప్రజల ముందుంచుతామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు జి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఆమంచి శ్రీనివాస్ బండారు రవికాంత్ స్థానిక నాయకులు పి మురళి కష్ణ హరిదాస్ గౌరీ శంకర్ షేక్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నవ్వుతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని లాఫింగ్ క్లబ్ వార్షికోత్సవ వేడుకలు శనివారం స్థానిక ఎన్‌టిఆర్‌స్టేడియంలో జరిగాయి. ఆరోగ్యంగా ఉండాలంటే ఆనందగా ఉండాలని, ఎప్పుడూ నవ్వుతూ ఉంటే ఎన్నో బాధల నుంచి ఉపశమనం పొందవచ్చునని క్లబ్ అధ్యక్షులు లాల్ వజీర్ పేర్కొన్నారు. గుంటూరులో లాఫింగ్ క్లబ్ 2007లో నవంబర్ 11వ తేది న స్థాపించినట్టు తెలిపారు. 17 ఏళ్లుగా ఏటా లాఫింగ్ దినోత్సవ వేడుకలతో నవ్వుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ప్రతి రోజు దేహదారుఢ్య కసరత్తులతోపాటు లాఫింగ్ కసరత్తుకూడా జరుగుతుందన్నారు. వీరిలో 90 శాతం మంది మహిళలు, 10 శాతం మాత్రమే పురుషులు ఉన్నట్టు వివరించారు. సభ్యులందరికి ఆటల పోటీలు జరుగుతాయన్నారు. వీబీన్న మతాలు, విభిన్న కులాలు, లింగ బేధం లేకుండా ఒకరినొకరు స్నేహంగా ఉంటూ క్లబ్ అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోసభ్యులు యశోధర, ధర్మంకిశోరి, లక్ష్మి, కమల, సంధ్య, కలపన, వీర రత్నమ్, ప్రసన్న, సత్యవతి, రామ రావు, కందుల శ్రీను, శ్రీనివాస్, ఖాదర్, వెంకటేశ్వర్లు, సుబ్బా రావు, బ్రహ్మనంద రెడ్డి, నూరజహాన్ తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు అపాలి

(మొదటిపేజీ తరువాయి)

భూభాగాన్ని కొద్ది కొద్దిగా ఆక్రమిస్తూ వచ్చిందన్నారు. పాలస్తీనియులు వారి భూభాగాన్ని కాపాడుకోవటానికి పోరాడుతున్నారన్నారు. పాలస్తీనా భూభాగాన్ని క్రమ క్రమంగా తగ్గిపోవటం వల్ల ప్రజలు ఒకచోట పోగుబడి నేడు గాజా ప్రాంతం ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన ప్రాంతంగా మారిందన్నారు. సిపిఐ(ఎంఎల్)రెడ్‌స్టార్ పొలిట్‌బ్యూరో సభ్యులు మన్నవ హరిప్రసాద్ మాట్లాడుతూ అమెరికా తన ఆయుధ వ్యాపారాన్ని పెంచుకోవటానికి పాలస్తీనాపై ఇజ్రాయిల్‌ను పురిగొలుపుతుందని విమర్శించారు. మానవత్వం లేకుండా ఇజ్రాయిల్ పాలస్తీనియులపై దాడులు చేస్తుందన్నారు. సిపిఐ నగర కార్యదర్శి కె.మాల్యాద్రి మాట్లాడుతూ ప్రపంచం అంతా పాలస్తీనీయులకు సంఘీభావం తెలుపుతుంటే దేశ ప్రధాని మోడీ మాత్రం ఇజ్రాయిల్‌కు మద్దతు పలకటం శోచనీయమన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు కె.శ్రీనివాసరావు, బి.లక్ష్మణరావు, కళ్యాణి, జి రమణ, పద్మ, సిపిఐ నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, చైతన్య పాల్గొన్నారు.

వామపక్షాల నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న నళినీకాంత్

అమ్రిత సాయిలో క్యాంపస్ ఎంపికలు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు చెన్నైకు చెందిన కొల్ బెరా డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ తెలిపారు. కంపెనీ హెచ్.ఆర్ ప్రతినిధులు శనివారం కళాశాల బిటెక్, ఎంబిఎ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్, హెచ్ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో 14 మందిని కంపెనీ తరుపున డేటా అనలిస్ట్‌లుగా ఎంపిక చేసి 3 లక్షల వార్షిక వేతనం నిర్ణయించి వారికి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.శశిధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ కరెస్పాండంట్ కె.రామ్మోహన రావు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, ప్లేస్మెంట్ కోర్డినేటర్ బి.రామారావు అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కష్ణాజిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని బాక్సింగ్ ఇన్ షాడో స్పోర్ట్స్ ఫిట్నెస్ క్లబ్‌లో జిల్లా పురుషుల, మహిళల బాక్సింగ్ జట్లను శనివారం ఎంపిక చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఉమ్మడి వీరరాఘవులు తెలిపారు. ఎంపిక చేసిన క్రీడాకారులు ఈ నెల 13 నుంచి 15 వరకు విశాఖపట్నంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ ఎంపికలను జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చీఫ్, బాక్సింగ్ ఇన్ షాడో స్పోర్ట్స్ ఫిట్నెస్ క్లబ్ ప్రెసిడెంట్ కోచ్ ఎన్ హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనట్లు తెలిపారు. అనంతరం ఎంపికైన క్రీడాకారులను అసోసియేషన్ కార్యదర్శి కె.వి.చైతన్యకుమార్, కోశాధికారి బి.బాలాజీ, కార్యనిర్వాహక కార్యదర్శి బి.రాజా రమేష్ అభినందించి రాష్ట్రస్థాయి పోటీల్లో రాణిం చాలని కోరారు. ఎంపికైన జట్టుకు కోచ్‌గా బి. రాజారమేశ్, మేనేజ ర్‌గా దశరథ్ వ్యవహరిస్తారన్నారు. **పురుషుల జట్టు :** శ్రవణ్ కుమార్, జి.రామయ్య, సాయి కిరీటి, వి.ధనుష్, హోసన్నా క్రౌన్, హర్ష, పథ్వి రాజ్, సురేంద్ర. **మహిళల జట్టు :** దీపిక, ఎం.సంఘవి

రాష్ట్రస్థాయి పోటీలకు మైలవరం ఎల్ హెచ్ ఆర్ విద్యార్థులు

ప్రజాశక్తి - మైలవరం

స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కె వెంకయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 17, అండర్ 14 ఉమ్మడి కష్ణా జిల్లా బాల బాలికల పెన్సింగ్ పోటీలు విజయవాడలో జరిగాయని ఈ పోటీల్లో తమ పాఠశాల చెందిన అండర్ 17 విభాగంలో పి.సిద్ధు (ఇప్పి), ఎస్‌కె.మహమ్మద్ ఆరిఫ్ (పో ఇల్) కె.ఇబ్రహీం ఖలీల్ (శా బార్) ఎన్.దీప్తి (శా బార్) కే అరుణ (ఇప్పి) అండర్ 14 విభాగంలో జై రత్న, వీఐపీ ద్రావిడ్, బి ఉమాదేవి, సిహెచ్ వెంకటలక్ష్మిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 15వ తేదీన నంద్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారు అన్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుని కే కనకదుర్గ, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలి

ఈ నెల 14 నుంచి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ప్రారంభమవుతాయని స్థానిక శాఖా గ్రంధాలయం గ్రంథాలయాధికారిణి కె రమాదేవి, పెదరావూరు శాఖ గ్రంధాలయం గ్రంథాలయాధికారి ఎ.రాఘవేంద్రరావు, సంఘం జాగర్లమూడి గ్రంధాలయ అధికారి జె వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. 14 నుంచి 20 వరకు జరిగే వారో త్సవాలలో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తత్వం, చిత్ర లేఖనం, క్విజ్, పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ప్రముఖుల సం స్మరణ, కవి సమ్మేళనం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వారోత్సవాల ముగింపు రోజున ఆయా పోటీలలో విజే తలకు బహుమతి ప్రధానం చేయనున్నట్లు చెప్పారు. ఆయా పోటీలలో విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

16న జిల్లాలో పర్యటించనున్న పురందేశ్వరి

ప్రజాశక్తి-మంగళగిరి

ఈ నెల 16న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి గుంటూరు జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో మండలంలోని శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రత్తిపాడు, మంగళగిరి అసెం బ్లీల ఇన్‌ఛార్జి వై.వి.సుబ్బారావు కోరారు. మంగళగిరి రూరల్ మండలం వడ్లమూడి లో బిజెపి మండల సమా వేశం శనివారం జరిగింది. సమావేశానికి మండల అధ్యక్షులు మారెళ్ళ సాంబశివరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా వై.వి.సుబ్బారావు, మంగళగిరి రూరల్ మండలం ఇన్‌ఛార్జి యశ్వంత్ కుమార్ పాల్గొన్నారు. మండలంలో ఉన్న పోలింగ్ బూత్ ల సంఖ్యను అనుసరించి వాటికి బూత్ అధ్య క్షులను, శక్తి కేంద్ర ప్రముఖుల నియమించినట్లు చెప్పారు.

బాణసంచా దుకాణాలు వెలవెల

ప్రజాశక్తి-మంగళగిరి

దీపావళి దుకాణాలు అమ్మకాలు లేక ఖాళీగా ఉన్నాయి. ప్రజల్లో కొనుగోలు శక్తి లేకపోవడంతో పండుగ పెద్దగా జరుపు కునే వాతావరణం కనపడటం లేదు. అదిగాక గత సంవత్సరం కన్నా ఈ ఏడాది టపాసుల ధరలు రెట్టింపు అవ్వడంతో విక్ర యాలు మందకొడిగా ఉన్నట్లు దుకాణా దారులు చెబు తున్నారు. పేదలకు పనులు కూడా లేకపోవడంతో పండగ చేసుకోవడానికి ముందుకు రావడం లేదు. ఈ సంవత్సరం వాతావరణం రెండు రోజుల నుంచి అనుకూలంగా ఉండ టంతో మంగళగిరి పట్టణ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రజలకు స్టాల్స్ అందు బాటులో ఉన్నప్పటికీ కొనుగోలుకు మాత్రం రావడం లేదు. దీంతో స్టాల్స్ పెట్టిన వాళ్ళు లబోదిబో అంటున్నారు. పండుగ రోజైనా ఆదివారం అయినా అమ్మకాలు ఉంటాయేమోనని ఎదురుచూస్తున్నారు.

బాకీ తీర్చలేదని దౌర్జన్యం

గేదెను తీసుకెళ్లారని మహిళ ఆవేదన

దౌర్జన్యం చేసి తీసుకెళ్లిన గేదె, బాధితురాలు మహేశ్వరి

ప్రజాశక్తి-రొంపిచర్ల

పొలం పెట్టుబడుల కోసం మునమాక గ్రామ వైసిపికి చెందిన వడ్డీ వ్యాపారి ఫిరోజ్ వద్ద తాము చేసిన బాకీ రూ.35 వేలు చెల్లించేందుకు కొంత సమయం కావాలని అడిగినప్పటికీ వినిపించుకోకుండా దౌర్జన్యంగా తమ గేదెను తీసుకెళ్లాడని మండలంలోని అన్నవరం గ్రామం లోని ఎస్సీ కాలనీ మహిళ రాపూరి మహేశ్వరి ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించి ఆమె మాట్లాడుతూ బుధ వారం రాత్రి ఇంట్లో తన భర్త లేని సమయంలో దౌర్జన్యంగా రూ.1 లక్ష విలువ చేసే గేదెను తీసుకెళ్లాడని చెప్పారు.పైగా అతను తమ పైనే గురువారం కేసు పెట్టాడని, తిరిగి తాము కూడా అదేరోజున పెట్టినట్లు చెప్పారు. అయితే, తాము చేసిన ఫిర్యాదుపై పోలీసులు స్పందించడం లేదని అన్నారు. పశుపోషణే తమ కుటుం బానికి ప్రధాన ఆధారమని అన్నారు. తన భర్త వచ్చే వరకూ ఆగాలని, బాకీ తీర్చేందుకు కొంత సమయం కావాలని చెప్పినా పట్టించుకోని ఫిరోజ్ దుర్భాషలాడి గేదెను తీసుకువెళ్లాడని అన్నారు. పోలీసులు స్పందించి న్యాయం చేయాలని మహేశ్వరి వేడుకున్నారు.ఈ విషయమై రొంపిచర్ల ఎస్.ఐ రవీంద్రను వివరణ కోరగా దీనిపై విచారణ జరిపి న్యాయం చేస్తామని అన్నారు.

గుండె సమస్యలపై జాగ్రత్తలు వహించండి

ప్రజాశక్తి-మాచర్ల

గుండె సమస్యల పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ప్రముఖ వైద్యులు కె రామకోటయ్య అన్నారు. స్థానిక కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలోని విఎల్ దత్తు ఆడిటోరియంలో శనివారం ఉదయం కెసిపి సంస్థ, రోటరీ క్లబ్‌లు సంయుక్తంగా విజయవాడకు చెందిన హెల్త్ హస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత గుండె జబ్బుల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి విశేష స్పందన లభించింది. కెసిపి సంస్థ జనరల్ మేనేజర్ వెంకటరమణ ప్రారంభించిన శిబిరాన్ని 250 మంది హజరై ఇసిజి, ఎకో తదితర తగు పరీక్షలు చేయించుకున్నారు. ఇక్కడ జరిగిన పరీక్షలలో గుండె జబ్బు తీవ్రంగా ఉన్న వారికి విజయవాడలోని హెల్త్ హస్పిటల్ నందు ఉచితంగా పరీక్షలు చేసేందుకు సిఫార్స్ చేశారు. ఈ సందర్భంగా డాక్టరు రామకోటయ్య మాట్లాడుతూ ఆధునిక జీవన విధానం ద్వారా వచ్చేటువంటి గుండె సమస్యలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ, కార్యదర్శి పఠాన్ నాగూర్‌వలి, పందిరి నరసింహారావు,తుమ్మల సత్య ప్రసాదు, అడిటర్ షేక్ మస్తాన్‌వలి, చందోలు నాగేశ్వరరావు, తిర్లిక శ్రీనివాసరావు, జి రామమూర్తి పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారమివ్వండి

ప్రజాశక్తి-మంగళగిరి

వర్షాలు పడక, పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరానికి 50 వేల రూపాయలు ఇవ్వాలని నియోజకవర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం అన్నారు. శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన రైతుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. సకాలంలో వర్షాలు పడకపోవడం వలన రైతులు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోవడం జరిగిందని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ హనుమంతరావు, కె కష్ణ చౌదరి, జి సాంబశివరావు, ఐ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణ పరిధిలోని ఎయిమ్స్ సమీపంలో ఓవర్ బ్రిడ్జి పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దిశక్ర వాహనదారుడు మతి చెందాడు. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకార.. షేక్ మస్తాన్ వలి 38 సంవత్సరాలు ద్విచక్ర వాహనంపై వెళుతూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాదాన్ని గురయ్యాడు. అక్కడికక్కడే మతి చెందినట్లుగా పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లుగా పట్టణ ఎస్ఐ తెలిపారు.

మోడరన్ స్కూల్‌లో దీపావళి వేడుకలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని డైరెక్టర్ చేబ్రోలు మహేష్ చెప్పారు. చిలకలూరిపేట మోడరన్ విద్యా సంస్థల్లో శనివారం దీపావళి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ బద్ధమైన దుస్తుల్లో హాజరై సందడి చేశారు. పాఠశాల ఆవరణలో దీపాలు వెలిగించి, రంగవల్లులు తీర్చిదిద్దారు. చిచ్చుబుడ్లు కాల్చి సంబరపడ్డారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మహేష్ మాట్లాడుతూ, అజ్ఞానపు చీకట్లను తొలగించి వెలుగులు ప్రసరించే దీపాల్లాగా, ప్రజలు తమలోని అహంకారం, అజ్ఞానాన్ని తొలగించుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రజల్ని పీడిస్తూ వేధింపులకు గురిచేసిన నరకాసురుడిని సంహరించిన ఘట్టానికి ప్రతీకగా దీపావళి జరుపుకుంటామన్నారు. స్టెల్లార్ పాఠశాల ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ ఇనగంటి నాగార్జున, తండ్రి రవిబాబు, డోర్ నంబర్ 2-154ఎ. రేటూరు గ్రామం, కాకుమాను మండలం, గుంటూరు జిల్లా. ఇనగంటి నాగార్జున 20-10-2023వ తేదీన మా ఇంటి నుండి బాపట్ల జిరాక్స్ సెంటర్‌కి వెళుతుండగా జమ్ములపాలెం గ్రామం వద్ద బాపట్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన అసలు **దస్తావేజుల నెం.1762/1999** పోయినవి. తిరిగి వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌కు తెలియజేయగలరు.
ఫోన్ : 91546 11076

పాస్‌పోర్టులు పోయినవి

గుంటూరు జిల్లా, తాడేపల్లి పట్టణం, సీతానగరం కు చెందిన షేక్ షహిజాద్ బేగం, భర్త:షేక్ అబ్దుల్లా తెలియజేయునది. నాకు భారతప్రభుత్వం జారీచేసిన ఇండియన్ పాస్‌పోర్టులు రెండు పదిరోజుల క్రితం పోయినవి. 1.పాస్‌పోర్టు నెం. **B 2378486 (VSPA 0243 9400)** 2. పాస్‌పోర్టు నెం. **H 8855505 (VSPE 0029 4610)** నేను పాస్‌పోర్టులు జిరాక్స్ నిమిత్తం సీతానగరం నుండి ఉండవల్లి సెంటర్ ఆటోలో వస్తుండగా పోయినవి. తిరిగి వెతికినను కనిపించలేదు. నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు లు ఎవరికైనా దొరికిన ఎడల నాకు తెచ్చి ఇవ్వగలరు.
షేక్ షహిజాద్ బేగం,
సెల్:7382287807

మహారాజశ్రీ పిడుగురాళ్ల జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 91/2023

బిట్వీన్ :
గంధం మాధవి .... వాది
మోటమర్రి సత్యవతి వగైరాలు ... ప్రతివాదులు
నోటీసు :
2వ ప్రతివాది : మోటమర్రి మెహర్ ప్రసాద్, వరఫ్ మెహర్, తండ్రి : లేటు రామారావు, హౌస్ నెం. 12-193/ఎ, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ల.
3వ ప్రతివాది : మోటమర్రి యోగి ఆంజనేయులు, తండ్రి : లేటు రామారావు, హౌస్ నెం. 12-193/ఎ, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ల.

పై నెంబరు దావా పరిహారములను కోరుతూ వాది మీ పై దావా దాఖలు చేసియున్నాడు. సదరు వాయిదా ది. 28-12-2023న కలదు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
(బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్)
వాయిదా : 28-12-2023
దారా చెన్నయ్య, అడ్వకేటు,
చెన్ను లా అసోసియేట్,
పిడుగురాళ్ల. సెల్ : 94402 14833.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.237/2022

బిట్వీన్:
షేక్ హుస్సేన్ ...ప్లెయింటిఫ్
మరియు
గుదె పుండరీకాక్షుడు తండ్రి హనమంతరావు, రెసిడెన్సీ డోర్ నెం.6-151, పశువుల ఆసుపత్రి ఎదురు ఇల్లు, శివాలయం ఏరియా, పిడుగురాళ్ళ టౌన్.
...డిఫెండెంట్

పై నెంబరు దావాలో ప్రతివాది/డిఫెండెంట్ అయిన మీపై ప్లెయింటిఫ్ దావా ప్రామిసరీ నోటు బాకీ నిమిత్తం శ్రీయుత కోర్టులో దావా దాఖలు చేసి ప్రతివాది (గవర్నమెంట్ ఉద్యోగి ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్) అయిన మీకు కోర్టు సమన్లు పంపిననూ మీరు తీసుకొనందువలన పేపరు ద్వారా నోటీసు చేయడమైనది. పై నెంబరు దావాలో వాయిదా 14-11-2023 వ తేదీ ఉదయం 10-30 గం॥లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గానీ, లాయరు ద్వారా గానీ హాజరు కావలసినదిగా తెలియపరచటమైనది. లేని పక్షంలో పై వ్యవహారము లో మీకు పరోక్షంగా తీర్మానంచేయబడును.
వాయిదా:14-11-2023
ఇట్లు
కాశీ విశ్వనాథం,
అడ్వకేట్.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.44/2022

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిప్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, పిడుగురాళ్ల బ్రాంచ్ ...ప్లెయింటిఫ్
మరియు
1.షేక్ జాన్ సైదా, తండ్రి షేక్ పెద మౌలాలి, నాగుల్ మీరా వెజిటబుల్ మార్కెట్ ప్రొప్రైటర్, రెసిడెన్సీ డోర్ నెం.15-8-5/1, పాత బస్టాండ్, 12వ వార్డు, సత్తెనపల్లి టౌన్.
2.షేక్ మహమ్మద్ గౌస్, తండ్రి మునగోడు సుభాని, వ్యాపారం, రెసిడెన్సీ డోర్ నెం.22-5-45, పీర్ల చావడి వీధి, సత్తెనపల్లి టౌన్. ....డిఫెండెంట్స్

పై నెంబరు దావాలో ప్రతివాదులైన/డిఫెండెంట్స్ అయిన మీపై ప్లెయింటిఫ్ మార్టిగేట్ బాకీ రాబట్టు నిమిత్తం శ్రీయుత కోర్టులో దావా దాఖలు చేసి డిఫెండెంట్స్ అయిన మీకు కోర్టు సమన్లు పంపిననూ మీరు తీసుకొనందువలన పేపరు ద్వారా నోటీసు చేయడమైనది. పై నెంబరు దావాలో వాయిదా 14-11-2023 వ తేదీ ఉదయం 10-30 గం॥లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గానీ, లాయరు ద్వారా గానీ హాజరు కావలసినదిగా తెలియపరచటమైనది. లేని పక్షంలో పై వ్యవహారము లో మీకు పరోక్షంగా తీర్మానంచేయబడును.
వాయిదా:14-11-2023
ఇట్లు
కాశీ విశ్వనాథం,
అడ్వకేట్.

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖనకు నందు
ఓ.యస్.నెం.137/2022

బిట్వీన్:
సువర్ణకంటి వెంకట రమణ ....వాది
మరియు
సంహాద్రి సాంబశివరావు మరియు వగైర
...ప్రతివాది
టు,
డి4: నన్నపనేని నరేష్ తండ్రి సుబ్బారావు, మందడం పోస్టు, తుళ్ళూరు మండలం, గుంటూరు డిస్ట్రిక్, మంగళగిరి డి.యమ్.సి.
డి7: పలగాని వెంకట విజయకుమార్, తండ్రి ఆదినారాయణ, డోర్.నెం.8-293/ఎ, యర్రాబాలెం పోస్టు, గుంటూరు డిస్ట్రిక్, మంగళగిరి డి.యస్.సి.
డి9: సమ్మెట కోటేశ్వరరావు తండ్రి కౌలేశ్వరరావు, డోర్.నెం.8-5-44, నెహ్రు నగర్, గుంటూరు సిటీ, గుంటూరు డిస్ట్రిక్, గుంటూరు డి.యమ్.సి.

పై నెంబరు దావాను శ్రీ కోర్టువారి అందు వాది మీపై దావా షెడ్యూల్ ఆస్తిని గురించి ఇంజెక్షన్ నిమిత్తం దాఖలు చేసి కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు మీకు సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు ది.15-11-2023 న ఉదయం 10-30 గంటలకి పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగ లేని యెడల మీపై ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని తీర్మానింపబడును అని మీకు ఈ ప్రకటన ద్వారా తెలియచేయడం అయినది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా:15-11-2023
ఇట్లు
లంకా శివరామ్ ప్రసాద్,
వాది తరుపు న్యాయవాది,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
ఆంధ్రప్రదేశ్, సెల్.నెం.9848269818

ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు
ఆదివారం
12 నవంబర్ 2023

సెలవు రోజూ ప్రైవేటు పాఠశాలల నిర్వహణ

ప్రజాశక్తి-దాచేపల్లి

దాచేపల్లి పట్నంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు మదర్ థెరిసా, స్కాలర్షిప్ ఆక్స్ఫర్డ్ , గీత గురుకులం పాఠశాలలు రెండవ శనివారం అని తెలిసి కూడా విద్యార్థులకు తరగతులు నిర్వహించారని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోట సాయికుమార్ తెలిపారు. రెండవ శనివారం పలు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తు న్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ విషయమై పాఠశాల యాజమాన్యంని ప్రశ్నిం చగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహి స్తున్నామని పొంతన లేని సమాధానాలు చెప్పా రన్నారు. 10వ తరగతి విద్యార్థులకు యధా విధిగా క్లాసులు నిర్వహించారని తెలిపారు. ఇదే విషయమై దాచేపల్లి మండల విద్యాశాఖ అధికారి ఫోన్ ద్వారా మాట్లాడగా విద్యాశాఖ అధికారులు ఇటువంటి తరగతులు నిర్వహిం చడానికి పర్మిషన్ ఇవ్వలేదని అన్నారని, యాజమాన్యాలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. తాము ప్రశ్నించిన అనంతరం పాఠశాలలు మూసివేసి విద్యార్థులను ఇంటికి పంపించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలు ఎప్పుడూ నిబంధనలు అతిక్రమించి అధిక ఫీజులు వసూలు చేయటం, పుస్తకాల అమ్మకం, సెలవ రోజులకు నిమిత్తం లేకుండా పాఠశాలలు నడపటం, విద్యార్థుల మీద చేయిచేసుకోవటం, వత్తిడి పెంచటం చేస్తున్నారని అన్నారు. గతంలో కూడా ఇక్కడ వత్తిడి తట్టుకోలేక అనేకమంది విద్యార్థులు పాఠశాలలు మారటం జరిగింది అన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల ప్రైవేటు, కార్పోరేటు యాజమాన్యాల వత్తిడి తట్టుకోలేక అనేక మంది విద్యార్ధులు ఆత్మహత్యలు చేసుకున్నారని, విద్య అనేది ఆశక్తితో నేర్పించాలని నైపుణ్యం పెంచేలా ఉండాలని ఇలా అతిగా వొత్తిడి చేయటం తగదని సాయికుమార్ తెలిపారు. సెలవు రోజుల్లో పాఠశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాచేపల్లి మండల నాయకులు విక్రమ్, నరేంద్ర, ప్రసాద్ పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పురుషోత్తమ రాజు జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-గుంటూరు

పురుషోత్తమరాజు 20వ వర్ధంతి సందర్భంగా స్థానిక బ్రాడీపేట, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో పలు ప్రజా సంఘాల నాయకులు పురుషోత్తమరాజు, బాలవర్ధనమ్మ దంపతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్ మాట్లాడుతూ పాలకుల దోపిడీ, నిరంకుశత్వాల కు వ్యతిరేకంగా జీవితకాలం ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజల మనిషిగా ముద్ర వేసుకున్న పురుషోత్తమ రాజు స్ఫూర్తిదాయకులని అన్నారు. కార్యక్రమానికి పురుషోత్తమరాజు మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి చందర్లపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. 'పురుషోత్తమ రాజు అమరత్వం' పుస్తకాన్ని పి.జయశ్రీ ఆవిష్కరించగా, సాహితీవేత్త కాట్రగడ్డ దయానంద్ పుస్తక పరిచయం గావించారు. సనాతనవాదం అనే అంశంపై జరిగిన రెండో సమావేశానికి తిరుమలరావు అధ్యక్షత వహించగా విరసం నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ విశ్లేషించారు. భారత రాజ్యాంగం, అవకాశాలు, పరిమితులు అనే అంశంపై సిహెచ్ శివారెడ్డి అధ్యక్షత వహించగా ఎన్.వేణుగోపాల్ మాట్లాడారు పాలసీనా సమస్య-తాజా పరిణామాలపై జన సాహితీ అధ్యక్షులు దివికుమార్ మాట్లాడగా ఆలిండియా ప్రోగ్రెస్ ఫోరం జాతీయ కార్యదర్శి ఎస్.హనుమంతరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు పి.పోలేశ్వరరావ్, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, నల్లూరి రుక్మిణి, డాక్టర్ కొల్లా రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.

దాతల దాతృత్వం అభినందనీయం

సర్టిఫికెట్ అందజేస్తున్న పిన్నమనేని మురళీకృష్ణ, ఎస్ వెంకట్రావు

సర్టిఫికెట్ అందజేస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు కిరణ్ పరుచూరి

ప్రజాశక్తి-తాడేపల్లి

రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి దాతృత్వం అభినందనీయమని బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పి.మురళీకృష్ణ అభినందించారు. తాడేపల్లి పట్టణంలోని సుందరయ్యనగర్ లీలా సుందరయ్య వేదిక వద్ద జరుగుతున్న కంప్యూటర్ శిక్షణా తరగతులకు శనివారం పవర్ బ్యాకప్ సిస్టమ్ (రెండు ఇన్వర్టర్లు, ఒక యుపిఎస్) అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి కంప్యూటర్ శిక్షణా కేంద్ర నిర్వాహకులు, విజ్ఞాన కేంద్రం బాధ్యులు ఎస్.వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ క్రమశిక్షణగా మానవ వనరులను అభివృద్ధి చేయడానికి రోటరీ క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవ గొప్పదన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు కిరణ్ పరుచూరి మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇప్పటివరకు ఈ కేంద్రంలో 400 మంది విద్యార్థులు శిక్షణ తీసుకోవడం గొప్ప విషయమన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కార్యదర్శి సిహెచ్.ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 42 వేల క్లబ్బులు ప్రజా సేవలో నిమగ్నం అయ్యాయని చెప్పారు. తాడేపల్లిలో పది వేల మంది మెంబర్ షిప్ కలిగి అనేక సేవా కార్యక్రమాల్లో అగ్రపీటిన రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి నిలిచిందని చెప్పారు.మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ బాలోత్సవాలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి పాటుపడుతున్నామని చెప్పారు. డిసెంబర్ 19, 20 తేదీల్లో మంగళగిరి సమీపంలోని డాన్‌బాస్కో హైస్కూల్లో జరుగుతున్న రెండో పిల్లల పండుగను జయప్రదం చేయాలని కోరారు. కరోనా సమయంలో ఐసోలేషన్ కేంద్రాలతో పాటు కరోనా బాధితులకు సేవ చేసి అనేక సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం కంప్యూటర్‌లో శిక్షణ పొందిన 40 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ తాడేపల్లి కోశాధికారి గోపు నాగరాజేష్, సభ్యులు కె.శివన్నారాయణ, ఆర్.రమేష్‌బాబు, బి.శ్రీరామిరెడ్డి సిహెచ్.బుల్లిబాబు, ఆర్.శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీవాణి, కొట్టె కరుణాకరరావు, ఎస్‌కె.బాష తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

- నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

క్షేత్ర స్థాయిలో బిఎల్‌ఓలు ఇంటింటి సర్వేలో సేకరించిన ఫారాలను ఏఈ ఆర్‌ఓలు, సూపర్‌వైజరీ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించిన తర్వాతే ఈఆర్‌ఓ లాగిన్‌కి పంపాలని నగర కమిషనర్, తూర్పు నియో జకవర్గ ఈఆర్‌ఓ కీర్తిచేకూరి ఆదేశించారు. శనివారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల విభాగం విధుల నిర్వహణపై ఏఈఆర్‌ఓలు, సూపర్వైజరి అధికారులు, బిఎల్‌ఓలతో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ఓటర్ల ముసాయిదాపై అందిన అర్జీలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు వెంటనే పరిష్కరించాలని, ప్రతి అర్జీపై బిఎల్‌ఓ, సూపర్వైజరి అధికారులు సంతకం చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఏమైనా అర్జీలు ఆన్‌లైన్ చేయకుండా పెండింగ్ ఉంటే సదరు బిఎల్‌ఓ ఆదివారం నాటికి పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రధాన కార్యాలయంలోని ఓటర్ల హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించారు. ఎన్ని కంప్లైంట్‌లు వచ్చాయో తెలుసుకొని, నమోదు రిజిస్టర్‌ని పరిశీలించారు. సమావేశంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, ఏఈఆర్‌ఓలు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, మేనేజర్ శివన్నారాయణ పాల్గొన్నారు.

మైనార్టీ ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి అవార్డులు

అవార్డులు పొందిన ఉపాధ్యాయుల్ని అభినందిస్తున్న ఉర్దూ డిఐ ఖాసిం

ప్రజాశక్తి-గుంటూరు

భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని శనివారం నిర్వహించిన జాతీయ మైనార్టీ దినోత్సవ రాష్ట్రస్థాయి వేడుకల్లో జిల్లాకు చెందిన పలువురు మైనార్టీ ఉపాధ్యా యులు ఉత్తమ ఉపాధ్యా య అవార్డులు పొందారు. పొన్నెకల్లు ఉర్దూ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యా యులు ఎండి.నజీర్ ఉర్దూ భాషకు సేవ చేసినందుకుగాను జీవన సాఫల్య అవార్డు పొందారు. అలాగే తాడేపల్లిలోని ఉర్దూ ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయిని మునిరాబేగం, తెనాలి మున్సిపాలిటీలోని ఎంఎంఎస్ పినపాడు మున్సిపల్ ఉర్దూ ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయిని ఆయేషా రిజాయ్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని రైలుపేట మున్సిపల్ ఉర్దూ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుని షేక్.గుల్జార్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. జీవన సాఫల్య అవార్డు పొందిన ఉపాధ్యాడికి రూ.25వేలు, ఉత్తమ ఉపాధ్యాయులకు రూ.10వేలు చొప్పున నగదు బహుమతి, పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ఉపాధ్యాయులను ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎస్.కె.యండి.ఖాసిం స్థానిక చౌత్రా సెంటర్‌లోని ఉర్దూ డిఐ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డులతో మరింత ఉత్సాహంగా పనిచేయాలని, ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేయాలన్నారు. తొలుత ఉర్దూ డిఐ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆరిఫ్‌బేగ్, అబ్దుల్ ఖయ్యూమ్, కరిముల్లా, మొహిద్దీన్, గౌస్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

జగన్ మోసాలపై త్వరలో పుస్తకం

100కి పైగా హామీలను ఉల్లంఘించారు : మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మీడియాతో మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ

వైసిపి నాలుగున్న ఏళ్ల పాలనలో హామీల ఉల్లంఘన, ప్రభుత్వ చర్యల వల్ల ప్రజలకు జరిగిన నష్టం, మళ్లీ జగన్‌కు సిఎంను చేస్తే ప్రజలకు వచ్చే ఇబ్బందులపై 100 అంశాలతో కూడిన ఒక పుస్తకాన్ని త్వరలో విడుదల చేయనున్నట్టు మాజీమంత్రి కన్నా లక్ష్మీ నారాయణ తెలిపారు. గుంటూరులోని తన నివాసంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌ను మళ్లీ సిఎం చేయాలన్న వైసిపి ప్రచారాన్ని తిప్పికొట్టారు. జగన్‌ను సిఎంగా నాలుగేళ్లలో ప్రజలకు,రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించారు. రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరం లేదో తాము 100 అంశాలను చెబుతామన్నారు. ఎపిని తెలంగాణకు తాకట్టు పెట్టడం, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడం, ఒక్క నీటిపారుదల ప్రాజెక్టును పూర్తిచేయకపోవడం, టిడిపి హయంలో 75 శాతం పూర్తయిన పోలవరంను పట్టించుకోక పోవడం, ఉచిత ఇసుకను తీసివేసి భారీగా ధరలనుపెంచి భవననిర్మాణ రంగాన్ని దెబ్బతీసి 50 లక్షల మంది భవననిర్మాణ కార్మికుల ఉపాధికి గండికొట్టడం, నాసిరకం సారాను మద్యంగా విక్రయించి 30 వేల మంది ప్రాణాలను బలిగొని వారి భార్యల పుస్తెలను తెంచి వేశారని కన్నా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని, మేనిఫెస్టోలో వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని ఇంత వరకు చేయకపోవడం వంటి ఎన్నో తప్పులను సిఎంజగన్ చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు మెరుగైన పిఆర్‌సి ఇస్తానని కనీస ఫిట్ మెంట్ కూడా ఇవ్వకపోవడం, ఒకటో తేదీ ఇచ్చే జీతాలు,పింఛన్లను ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితిని కల్పించడం, 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వకపోవడం, ఏటా డిఎస్‌సి ఇస్తానని నాలుగున్నర ఏళ్లలో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా శిక్షణ పొందిన నిరుద్యోగులను మోసం చేయడం, అధికారంలోకి వస్తే విద్యుత్ బిల్లులు తగ్గిస్తామని చెప్పి ఏడుసార్లు కరెంటు ఛార్జీలను పెంచి పేదలు, మైనార్టీలపై తీవ్రభారం మోపడం, ఎస్‌సి,ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి చట్ట ఉల్లంఘనకు పాల్పడటం, దళితులకు ఉన్న 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి వారిని ఆర్థికంగా దెబ్బతీయడం వంటి 100కుపైగా జగన్ మోసాలను పుస్తక రూపంలో ప్రజలకు వివరిస్తామని వెల్లడించారు.

15న విజయవాడలో సిపిఎం ప్రజారక్షణ భేరీ సభ

జయప్రదం చేయాలని వాడ వాడలా సిపిఎం నాయకుల విస్తృత ప్రచారం

పెదకాకాని మండలంలో ప్రచారం

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్ : సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజారక్షణభేరి, ఆటో ప్రచార జాత సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజీ శనివారం ప్రారంభించారు. ప్రచార జాత పెదకాకాని, కొప్పురావూరు, వెనిగండ్ల, అగతవరపాడు, గడ్డిపాడు, తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు,వెంకట కృష్ణాపురం,గొళ మూడీ, నంబూరు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ప్రజా సమస్యలపై విజయవాడ సింగ్ నగర్ మాకినేని బసవ పున్నయ్య గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభకు సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి, పోలేట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతారని తెలిపారు. ఈ సభలో ప్రజలు, కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్ట సవరణ జీవో నెంబర్ 21న రద్దు, మోటార్ వాహనాలపై పెంచిన ఫీజు అన్నారు. ఇన్సూరెన్స్ ప్రీమియం గ్రీన్ టాక్స్ తగ్గించాలని, రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారిన రోడ్లన్నీ మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నంబూరు శాఖ కార్యదర్శి, ఎం.శ్రీనివాసరావు, జొన్నల అప్పి రెడ్డి,కే. సత్య నారాయణ,బి.సాంబయ్య కే.రాఘవయ్య,ఏ.నాగేశ్వరావు, జె రాజలక్ష్మి,,నాగయ్య గోపి పాల్గొన్నారు.

పెదనందిపాడు మండలంలో ప్రచారం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈ నెల 15 న విజయవాడ సింగ్ నగర్లో సిపిఎం ఆధ్వర్యములో నిర్వహించే బహిరంగ సభని జయప్రదం చేయాలని మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు కోరారు. ప్రజా రక్షణ భేరి ఆటో మైకు ప్రచారాన్ని శనివారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్ లో ఆయన ప్రారంభించి ప్రసంగించారు. అనంతరం పెదనందిపాడు మండలం లోని నాగులపాడు, వరగాని, కట్రపాడు, గోగులమూడి, రావిపాడు, జి.జి.పాలెం, అబ్బినేని గుంటపాలెం, అన్నపర్రు, పెదనందిపాడు, పాలపర్రు, రాజుపాలెం, అన్నవరం, ఉప్పలపాడు, జరుగుల వారి పాలెం, నాగ భైరవ వారి పాలెం, పరిటాలవారిపాలెం గ్రామాలలోఆటో ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, చుక్కా యానాదులు, కాపు వెంకట సుబ్బారావు, సలీం, కోటేశ్వరరావు, మల్లంపాటి అమ్మయ్య పాల్గొన్నారు.

తెనాలి మండలంలో ప్రచారం

ప్రజాశక్తి- తెనాలి : 15న సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రజా రక్షణ భేరీ బహిరంగ సభకు ఆ పార్టీ నాయ కులు విస్తృతంగా ప్రచా రం నిర్వ హిస్తు న్నారు. పట్టణం లోని చంద్రబాబు నాయుడు కాలనీలో సిపి ఎం తెనాలి కార్యదర్శి కె బాబు ప్రసాద్ సారథ్యం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్య లను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి ప్రణాళిక రూపొందించేందుకు భారీ బహిరంగ సభ నిర్వ హిస్తున్నట్లు బాబు ప్రసాద్ చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు విశేషంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ప్రజా రక్షణ భేరి కరపత్రాలను ఇంటింటికి పంచారు. కార్యక్ర మంలో నాయకులు షేక్ హుస్సేన్ వలి ఎన్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : చలో విజయవాడ జయప్రదం చేయాలని కోరుతూ పిడుగురాళ్ల మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార జాతా నిర్వహించారు. పాత గణేసుని పాడు కోనంకి, జానపాడు, గుత్తికొండ, జూలకల్లు, పందిటివారిపాలెం, పెద్ద అగ్రహారం, కరాలపాడు తుమ్మలచెరువు, బ్రాహ్మణపల్లి, కామేపల్లి గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, గుడిపాటి సుందర్రావు , కోటిరెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో

పొన్నూరు మండలంలో

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : నవంబర్ 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రజా రక్షణ భేరి ప్రచార కార్యక్రమం పొన్నూరు పట్టణంలోని అన్ని వార్డులలో, మండలంలోని అన్ని గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచరయత్రను ఉద్దేశించి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివద్ధి కోసం సిపిఎం చేపట్టే పోరాటాలను ప్రజలందరూ బలపరచాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి, నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు, మోడీ మరొకసారి ప్రధాని కావాలని చెప్పే పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి మోడీ చేసిన ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. కంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 15న జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున కదలి రావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ సహాయ కార్యదర్శి ఎన్ రమేష్ బాబు, అజయ్ పాల్గొన్నారు.

వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు రాష్ట్రంలో

బిజెపిని ఎందుకు బలపరుస్తున్నారో చెప్పాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపిని రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ఎందుకు బలపరుస్తున్నాయో సమాధానం చెప్పాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. ఈ నెల 15న విజయవాడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం తాడేపల్లిలో మైకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ఢిల్లీలో మాత్రం బిజెపి ముందు దాసోహం అంటున్నాయని విమర్శించారు. టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు అరెస్టు వెనుక బిజెపి ప్రమేయం ఉందని ఆ పార్టీ కార్యకర్తలే చెబుతున్నా దాన్ని నుంచి విడగొట్టుకోవడానికి టిడిపి ఎందుకు సిద్ధం కావడంలేదో ఆ పార్టీ కార్యకర్తలే ప్రశ్నిస్తున్న సంగతిని గుర్తు చేశారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కులతత్వ, మతతత్వ వాదులను నిర్మూలించాలని కోరారు. అసమానతల్లేని అభివృద్ధి కోసం సిపిఎం పాటుపడుతుందని చెప్పారు. మోడీని గెలిపిస్తే గ్యాస్ బండతో పాటు నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్నంటుతాయని హెచ్చరించారు. కార్పొరేట్లకు ప్రజల ఆస్తులను అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి జగన్ విధానాలు అవసరం లేదని చెప్పారు. కేంద్రానికి లొంగి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడానికి పూనుకుంటున్న పార్టీలు, ప్రభుత్వాలు అవసరం లేదని, ప్రజలు వీటిని తిరస్కరించాలని కోరారు. అధికారం నిలబెట్టుకోవడానికి ఒకరు, అధికారం పొందడానికి మరొకరు యాత్రలు చేస్తున్నారని చెప్పారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ ఈ నెల 15న విజయవాడ బిఆర్‌టిఎస్ ఫుడ్ జంక్షన్ నుంచి ప్రారంభమయ్యే ర్యాలీని, ఎంబి స్టేడియంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, పట్టన కార్యదర్శి వర్గ సభ్యులు డి.శ్రీనివాసకుమారి, కె.కరుణాకరరావు, శాఖ కార్యదర్శులు డి.విజయభాస్కరరెడ్డి, కె.మేరి, కె.బాబూరావు, ఎన్.దుర్గారావు, బిట్రా రామారావు, ఎ.శాస్త్రి, దర్శనపు విజయబాబు, ఫిరోజ్‌ఖాన్, దేవెళ్ల శంకరరావు, బి.గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాలల కాంగ్రెస్ కు ధూళిపాళ్ల విద్యార్థులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర స్థాయి బాలల కాంగ్రెస్ కు ధూళిపాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు . పల్నాడు జిల్లా నర్సరావుపేట మున్సిపల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోశుక్రవారం జరిగిన 31వ జాతీయ స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ లో సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆహారంలో కల్తీ -దుష్పరిణామాలు ప్రాజెక్టును ప్రదర్శించారు. పాఠశాలలో 7వతరగతి చదువుతున్న కె.భరత్ కుమార్,జి.నోవాహు లు రాష్ట్ర స్థాయి బాలల కాంగ్రెస్ కు ఎంపికయ్యారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు తాళ్ళూరి శ్రీనివాసరావు సహాయంతో ఆహారంలో కల్తీ -దుష్పరిణామాలు ప్రాజెక్టును ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టు న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది. ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గైడ్ ఉపాధ్యాయులు తాళ్ళూరి శ్రీనివాసరావు ను విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు , తల్లిదండ్రుల కమిటీ సభ్యులు అభినందించారు.

మెడికల్ ఆఫీసర్ గా సాయిబాబు బాధ్యతలస్వీకరణ

ప్రజాశక్తి-రొంపిచర్ల

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండవ మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ నిమ్మల సాయిబాబు శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు మొదటి మెడికల్ ఆఫీసర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ స్వాతి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు వెళ్ళినారు. ప్రస్తుతం హాస్పిటల్ లో రెండవ మెడికల్ ఆఫీసర్ గా ఉన్న డాక్టర్ జగన్ నరసింహారెడ్డి మొదటి మెడికల్ ఆఫీసర్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి ఆ స్థానమును భర్తీ చేశారు. మొదటి, రెండవ మెడికల్ ఆఫీసర్లుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వారిరువురికి వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు.

30 గంటల నిరసనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ,కర్షక ,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడ జింఖానా ప్రాంగణంలో జరిగే కార్యక్రమానికి కార్మికులు, కర్షకులు ,ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి గౌరవ అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ప్రకాష్ నగర్ లో గల ఎన్జీవో హెూంలో పల్నాడు జిల్లా ప్రథమ మహాసభల్లో ఆయన మాట్లాడారు.

14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలో సంత గుడిపాడు గ్రామంలో గల శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుండి 20 వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు జరుగుతాయని గ్రంథాలయాధికారి కె. వెంకట్రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రంథాలయ వారోత్సవములు ప్రారంభము రోజున బాలల దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించబడుతుందని అన్నారు. పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి విద్యార్థులకు పుస్తక పఠనం వలన కలుగు ప్రయోజనములు గురించి, వాటి ప్రాముఖ్యత గురించి వివరించటం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, వక్తృత్వం వంటి పోటీలు నిర్వహించటం జరుగుతుందని అన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కార్డు దారులకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. శనివారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లో రేషన్ పంపిణీ తీరును జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తనిఖీ చేశారు. ఎం. డి. యు వాహనంలో ఇంటింటికీ రేషన్ సరఫరా తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గుంటూరు రోడ్డు లోని 39021 పరిధిలో ఉన్న లబ్ధిదారులతో మాట్లాడారు. రేషన్ సరుకుల సరఫరా అందుతున్న విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ పంపిణీ సక్రమంగా చేస్తున్నారని, మొబైల్ యూనిట్ వాహన దారులు, సక్రమంగా పంపిణీ చేస్తున్నారా? అని అడిగారు. మొబైల్ పంపిణీ యూనిట్ నిర్వాహకులు సక్రమంగా పంపిణీ చేస్తున్నది, లేనిది ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ కొండారెడ్డి ,రేషన్ షాపు నిర్వాహకులు, మొబైల్ సరుకుల పంపిణీ యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నకరికల్లు

పాపిశెట్టిపాలెంలో రేషన్ బియ్యం ఇవ్వడంలేదని ఈ నెల 8వ తేదీన గ్రామస్తులు కొంతమంది కలిసి తాసిల్దార్ నగేష్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తాహాసిల్దార్ కుంకల గుంట గ్రామానికి చెందిన రేషన్ డీలర్, ఎం డి యు వాహనదారున్ని కార్యాలయం వద్దకు పిలిపించి పాపిశెట్టిపాలెం గ్రామస్తులకు తక్షణమే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని హెచ్చరించారు. లేకపోతే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఇళ్లు నష్టపోకుండా ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మించండి

ప్రజాశక్తి-క్రోసూరు

అమరావతి నుండి బెల్లంకొండ అడ్డరోడ్డు వరకు జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనుల్లో దొడ్లేరు గ్రామంలో ఇళ్లు నష్టపోకుండా ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గసభ్యులు జి రవిబాబు అన్నారు. ఈరోజు రోడ్డు విస్తరణ పనుల్లో దొడ్లేరు గ్రామంలో ఇల్లు నష్టపోతున్న ప్రజల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కష్టపడి స్థలాలను కొనుగోలు చేసుకుని, నిర్మించుకున్న ఇల్లు ఈరోజు రోడ్డు విస్తరణలో పోతున్నాయనే బాధ రాత్రి నిద్ర పట్టకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్డుకి ఇరువైపులా ఇళ్లలోకి 10 నుండి 15 అడుగులు తీసుకోవాల్సి వస్తుందని మార్కింగ్ ఇవ్వడం వలన ఒక్కొక్కరు సెంటు నుంచి సెంటున్నర రెండు సెంట్లు వరకు నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. దొడ్లేరు నుండి హస్సానాబాద్ వెళ్లే రోడ్డు సరిపోయిన వెడల్పు ఉందని అక్కడనుండి బండ్లబాట ద్వారా ఆవులూరిపాలెం వైపు వెళ్లే రోడ్లో కలప వచ్చని ఆ విధంగా ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మాణం గురించి అధికారులకు తెలియ చేయాలని కోరారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ అమరావతి నుండి బెల్లంకొండ అడ్డరోడ్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో అధికారులు ఇచ్చిన మార్కింగ్ ప్రకారం దొడ్లేరులో ప్రజలు నివసిస్తున్న ఇళ్లను కొంతమందివి ఎక్కువ భాగం, మరికొంతమందిని పాక్షికంగా స్థలంతో పాటు ఇళ్లను కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. సుమారు 58 అడుగులు వెడల్పుతో నిర్మిస్తున్న రోడ్లు మధ్యలో డివైడరు, ఇరువైపుల సైడ్ కాలవలు నిర్మాణం చేయటం వలన ఇరువైపులా సుమారుగా 30 నుండి 40 మంది వరకు నష్టపోతారని తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయంగా సుమారు 60 అడుగులు వెడల్పు ఉన్నటువంటి హస్సానాబాద్ రోడ్డు నుండి బండి బాటగా ఉన్న ప్రాంతంలో నుండి ఆవులవారిపాలెం వెళ్లే వైపు రోడ్లోకి కలపవచ్చనే బాధితుల ప్రతిపాదనను అధికారులు ఆలోచించాలని కోరారు. అదేవిధంగా రోడ్డు విస్తరణ పనుల్లో అధికారులు చట్ట ప్రకారం వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా వ్యవహరించినట్లయితే ఆందోళన చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రోడ్డు విస్తరణ పనుల్లో ఇల్లు కోల్పోతున్న బాధితులు పాల్గొనడం జరిగింది.

కిలారు రాజేష్ హత్యకు ప్రభుత్వ కుట్ర : టిడిపి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి కిలారు రాజేష్‌ను చం పేందుకు జగన్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం ఆరోపించారు. స్థానిక పందారిపురంలో గల తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతో కుంగిపోతున్న జగన్ ప్రభుత్వం విపక్ష నాయకుల్ని అడ్డు తొలగించుకోవడానికి ఇంత దారుణానికి ఒడిగడుతోందని ఆయన ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం, ఏపీ పోలీసుల తీరు చూస్తుంటే కిలారు రాజేష్ ప్రాణాల రక్షణ ఉన్నట్లు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర కార్యకలాపాల నియంత్రణకు వాడాల్సిన కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులతో పాటు కిరాయిమూకల్ని రంగంలోకి దింపడమే అందుకు నిదర్శనంగా కనిపిస్తోందని మండిపడ్డారు. ఆయన్ను నీడలా వెంటాడాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రత్తిపాటి ప్రశ్నించారు. రాజేష్ కదలికలను ఎందుకు ఫొటోలు తీస్తున్నారో కూడా చెప్పాలన్నారు. ఈ స్కిల్ కేసు విషయంలో ఏపీ సీఐడీ తీరే మొదట్నుంచీ అను మానాస్పదంగా ఉందన్నారు. ఇతనిని ఇంటెలిజెన్స్ డీజీ నేరుగా పిలిపించి బెదిరించడం దారుణమన్నారు. సీఐడీ న్యాయవాదులు. పోలీసులు, సీఐడీ తీరు చట్టబద్ధమైన దర్యాప్తు సంస్థల మాదిరిగా లేదని వై.ఎస్. జగన్ ప్రైవేటు సైన్యాన్ని మించి ప్రవర్తిస్తున్నారన్నారు. పార్టీ తరపున కిలారు రాజేష్‌కు పూర్తి స్థాయిలో అండగా ఉంటామని చెప్పారు.

టిడిపి నాయకులు గంధం కోటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అచ్చంపేట: పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు , గంధం కోటేశ్వరావు పుట్టినరోజు వేడుకలు అచ్చంపేటలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. మాజీ జెడ్పిటిసి నల్ల మేకల వెంకటేశ్వర్లు తిరువాయి పా టి ఆంజనేయులు కోటేశ్వరరావు కు శాలువాలు తో ఆయనను ఘనంగా సన్మానించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మట్టం వీరభద్రరావు, పెదకూరపాడు నియోజకవర్గ అధికార ప్రతినిధి దేవిశెట్టి అనంత నాయుడు నీలం ప్రసాదు పూల నాగరాజు చిమట శ్రీనివాసరావు రేపూడు థామస్ ఎస్ కె నాగులు మీరా తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

ఘనంగా అబుల్ కలాం జయంతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారత విద్యా వ్యవస్థ బలోపేతానికి, పటిష్ఠతకు అబుల్ కలాం ఆజాద్ ఎంతో కషి చేశారని, తొలి విద్యాశాఖ మంత్రిగా దేశానికి ఎన్నో విశేషమైన సేవలు అందించారని జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కొనియాడారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ,నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఖాజావలి మాష్టర్, కలెక్టరేట్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వై. రవి శంకర్ రెడ్డి , పోలీసు సిబ్బంది ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ కె చంద్రశేఖర్, డి రామచంద్ర రాజు, నరసరావుపేట డిఎస్పి కెవి మహేష్, సిఐలు , ఆర్.ఐ లు,ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్:** స్థానిక వైసిపి నియోజకవర్గ కార్యాలయంలో మంత్రిఅంబటి రాంబాబు ఆధ్వర్యములో శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భముగా మంత్రి మాట్లాడారు. అనంతరం ఆయన మౌలానా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యేయర్రం వెంకటేశ్వరరెడ్డి , గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ ఎన్ రాజానారాయణ , పక్కాల సూరిబాబు ,మున్సిపల్ నాయకులు సిహెచ్ సాంబశివరావు,నాగుల్ మీరాన్ , కోటేశ్వరరావు నాయక్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ సేవలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని మైనారిటీల సంక్షేమ దినోత్స వం, జాతీయ విద్యా దినోత్సవంగా జరుపు కోవడం ముదావహమని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు.శనివారం కలక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ జిలాని, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి , తెనాలి మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ఖలీదా నసీం, కుమ్మరి శాలి వాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, ఆర్‌డిఅండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరి, నగర డిప్యూటీ మేయర్ సజీలా, డిఆర్‌ఓ కే. చంద్రశేఖరరావు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒక వ్యక్తి పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్స వంగా, మైనారిటీల దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. ఐఐటీలు, యూజీసీలు ఆయన విద్యాశాఖ మంత్రిగా వున్నపుడు పడిన బీజాలని చెప్పారు. మైనారిటీల సంక్షేమానికి విశేష కషి చేసిన వ్యక్తని , హిందూ , ముస్లీంలు ఐక్యంగా వుండాలని నమ్మే వ్యక్తని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ హరిహం నాథ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి రోషన్ జమీర్‌బాషా , ఆర్‌డబ్ల్యూఎస్ ఎఎఇ సురేశ్, పంచాయితీ రాజ్ ఎస్.ఈ గుర్రం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పొన్నూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి టిడిపి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎ.సాంబశివరావు, పొన్నూరు పట్టణ టౌన్ అధ్యక్షులు పటాన్ అహ్మద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బి.బాబురావు, ఎం. వెంకటేశ్వరరావు, బి.రామారావు, పొన్నూరు నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

మంగళగిరిలోని కాంగ్రెస్ కార్యాలయంలో..

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం, నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కాపు సాధికారిక చైర్మన్ ఆర్. హనుమంతరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కె.రాధిక, నాయకులు జి.వెంకయ్య, షేక్ మున్ని, ఐ.శివాజీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని విశదళ అడ్డరోడ్డు వద్ద గల ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా జరిగింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరపడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ కోట శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 11 ఏళ్ల మంత్రిగా పనిచేసి భారతదేశంలో విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్య క్రమంలో వివిధ విభాగాధిపతులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఘనంగా నివాళు లర్పిచారు.

అబుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ కోట శ్రీనివాస్

'నవరత్నాల హామీలు నెరవేర్చిన సిఎం'

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ఎన్నికల నవరత్నాల హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మండల జెసిఎస్ కన్వీనర్, దండమూడి గ్రామ సర్పంచ్ భవనం వంశీరెడ్డి అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా పొన్నూరు మండలం ములుకుదురులో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబానికి అందుతున్న లబ్ధిని గురించి వివరించి చెప్పారు. సచివాలయ పరిధిలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు.

అంజమ్మ భౌతికాయానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన గుడిసె అంజమ్మ శనివారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న వడ్డేశ్వరం గ్రామ టిడిపి నాయకులు అంజమ్మ భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో అంజమ్మ మట్టి ఖర్చుల (దహన సంస్కారాలకు) నిమిత్తం పదివేల రూపాయలను ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కె.మధుసూదన రావు, టిడిపి వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్రహ్మణ్యం, తెలుగు యువత నాయకులు ఎస్కే నాగూర్ వలి, వడ్డేశ్వరం అబ్రహం, జోరుగా దాసు, వి.బీముడు, కె.సురేష్, ఎం.జోసెఫ్, జి.శివయ్య తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల శాఖ ఏకగ్రీవం

ప్రజాశక్తి-దుగ్గిరాల

యుటిఎఫ్ దుగ్గిరాల మండల శాఖ నూతన కౌన్సి ల్‌ను శనివారం ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని యుటిఎఫ్ దుగ్గిరాల మండల ఎన్నికల అధికారి గయా సుద్దవుల తెలిపారు. అధ్యక్షునిగా జి-మారుతి గోపీనాథ్ గౌరవాధ్య క్షులుగా కె.కామాక్షి సహాధ్యక్షులు జి.విజయలక్ష్మి, ఆర్. విశ్వేశ్వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బి.చలపతిరావు కోశాధి కారి షేక్ మహమ్మద్ హుస్సేన్, తొమ్మిది మంది కార్య దర్శులు, 8 మంది జిల్లా మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెప్పారు.

శ్రీనివాసరావు భౌతికకాయ వద్ద నివాళులర్పిస్తున్న నరేంద్ర కుమార్

టిడిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు మండలం దొప్పలపూడికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కావూరి శ్రీనివాసరావు సాయంత్రం ఆకస్మిక మృతి చెందారు.శ్రీనివాసరావు భౌతికకాయాన్ని శనివారం సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు, సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి , సానుభూతి తెలిపారు.

విశ్రాంత ఉపాధ్యాయులు జాకబ్ కన్నుమూత

నివాళులర్పించిన సిపిఎం, టిడిపి, వైసిపిల నాయకులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కంభంపాటి జాకబ్ (92) శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. జాకబ్‌కు ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. వడ్డేశ్వరం గ్రామంలో ఆర్.సి.యం పాఠశాలలో సుదీర్ఘ కాలం పాటు పనిచేశారు. గ్రామంలో అన్ని పార్టీల నాయకుల మన్ననలు పొందారు. జాకబ్ మరణ వార్త తెలుసుకున్న వివిధ పార్టీ నాయకులు శనివారం ఆయన గృహంలో భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ జాకబ్ మాసారుతో తమకున్న అనుబంధాన్ని నాయకులు గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో

సిపిఎం తాడే పల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం వడ్డేశ్వరం గ్రామ సీనియర్ నాయకులు వడ్డేశ్వరం బిక్షాలు, తెలుగుదేశం వడ్డేశ్వరం సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు, టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, వైసిపి గ్రామ సీనియర్ నాయకులు కత్తిక రాఘవరావు, కత్తిక మల్లికార్జునరావు, వైసిపి గ్రామ అధ్యక్షులు గొడవర్తి శ్రీని వాసరావు, సిపిఎం వడ్డేశ్వరం గ్రామ శాఖ కార్యదర్శి వడ్డేశ్వరం పున్నయ్య, వడ్డేశ్వరం కోటేశ్వరరావు ఉన్నారు.

15న పొన్నూరులో వైసిపి బస్సు యాత్ర

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి గురించి వివరించేందుకు వైసిపి తలపెట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర ఈనెల 15వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పొన్నూరు చేరుకుం టుందని దీనిని జయ ప్రదం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పిలుపు నిచ్చారు. శనివారం పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, సర్పంచులు ఎంపిటిసిలకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో ఎఎంసి చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు,స్టేట్ మైనార్టీ కమిషన్ సభ్యులు షేక్ సైపుల్ల, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరికల కృష్ణ మోహన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొద్దులూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోశయ్య

శివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవాలయాన్ని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య శనివారం సందర్శించారు. ఆలయ సహాయ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు ఆయనకు స్వాగతం పలికారు.

చంద్రమోహన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బృందం

సినీ నటుడు చంద్రమోహన్‌కు నివాళి

ప్రజాశక్తి-తెనాలి

సినీ వినీలాకాశంలో చంద్రమోహన్ నటన ఎప్పటికీ సజీవమేనని ఎపి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు దిలీప్ రాజా అన్నారు. సుప్రసిద్ధ సినీ నటుడు చంద్రమోహన్ మృతికి సంతాప తెలిపారు. స్థానిక కార్యాలయంలో శనివారం సంతాప సభ నిర్వహించారు. సభకు నటుడు వేమూరు విజయభాస్కర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మిలటరీ ప్రసాద్, అమీర్ చౌదరి, రాయుడు, బెల్లంకొండ వెంకట్, షేక్ రఫీ, ఆలియా, అరుణకుమారి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు

హరిత దీపావళి జరుపుకుందాం

- నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర ప్రజలు దీపావళి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో కోరారు. పెద్దపెద్ద శబ్దాలతో క్రాకర్స్ కాల్చటం, ఘాటైన రసాయినిక పదార్ధాలతో తయారు చేసిన టపాసులను కాల్చటం వల్ల పర్యావరణానికి ఎంతో నష్టం కలుగుతుందని, శబ్ద, వాయు కాలుష్యంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారన్నారు. మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించం, పర్యావరణానికి హాని చేయని టపాసుల వినియోగం ద్వారా ప్రజారోగ్యానికి మేలు చేసిన వారమవుతామన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిలిపివేయాలని, టపాసులు కాల్చి రోడ్లమీద, కాల్వల్లో వ్యర్ధాలు వేయకుండా, ఇంటి వద్దకు వచ్చే ప్రజారోగ్య కార్మికులకు ఇవ్వడం ద్వారా పర్యావరణహిత పండుగ జరుపుకోవడంలో భాగస్వాములైనట్లేనని తెలిపారు.

విజ్ఞాన్‌లో వైభవంగా ఉద్భవ్-2కె 23

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న సాయిసునీల్

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ మీట్ 'ఉద్భవ్-2కె23' వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కైజెన్(కీ టు ఆంబీషియస్ అండ్ ఇంటెలెక్చుయల్ జోన్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ నోవల్టీ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ సౌత్ రిస్క్ హెడ్ ఎస్.సాయి సునీల్ హాజరయ్యారు. ఈసందర్భంగా సాయిసునీల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నింటిలోకి ఎకానమి పరంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం మనదేనని, మరికొన్ని రోజుల్లో మన దేశం 5 ట్రిలియన్ ఎకానమీ రేటును సాధించి మూడవ అతి పెద్ద ఎకానమీ కలిగిన దేశంగా నిలుస్తామని తెలియజేశారు. ఇదే వద్ధి ఇలాగే కొనసాగితే అతి త్వరలోనే మనదేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుందన్నారు. ఆటిట్యూడ్ పాజిటివ్ బిహేవియర్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ సొల్యూషన్స్ ఫౌండర్ డైరక్టర్ డాక్టర్ డీవీ రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధితోనే జీవితంలో మంచి ఉపాధిని, ఉన్నత స్థానాలను పొందగలరని తెలిపారు. నెట్‌వర్కింగ్, కొలాబరేషన్, డెసిషన్ మేకింగ్, లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ వంటి వాటిని విద్యార్థులు అభివద్ధి చేసుకోవాలన్నారు. టెక్ మహీంద్ర హెచ్ఆర్, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి బి.అఖిల మాట్లాడుతూ విద్యార్థులందరూ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంచుకోవడంతో పాటు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం ఉద్భవ్-2కె23 లో భాగంగా నిర్వహించిన పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెమోంటోలను అందజేశారు.

రిక్షాలు తొక్కి యువకుల నిరసన

ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి డిమాండ్

తెలుగు యువత ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి హాయంలో ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ జిల్లా తెలుగు యువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద యువకులు రిక్షాలు తొక్కి నిరసన తెలిపారు. అధికారంలోకి రాకముందే ఏటా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు ఇచ్చి క్యాలండరు ప్రకారం భర్తీ చేస్తామని చెప్పిన సిఎం జగన్ నాలుగున్నర ఏళ్లలో ఒక్క నోటిఫికేషన్ కూడా అమలు చేయలేదని సాయి కృష్ణ అన్నారు. ఇప్పటికే లక్షలాది మంది నిరుద్యోగులు వయో పరిమితి దాటిపోయి తమకు.జీవితంలో ఉద్యోగం రాదని నిరాశకు గురవుతు న్నారనిపేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు రిక్షాలు తొక్కుకుంటూ తెలుగు యువత నిరుద్యోగులు తరలి వచ్చారు. పోలీసుకు రిక్షాల ప్రదర్శనను అడ్డుకొని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనివ్వకుండా నిలువరించారు. జాబు క్యాలెండరు ఇవ్వాలని ఖాళీ పోస్టులు భర్తీ చేసి రోస్టర్ విధానాన్ని పాటించాలని యువకులు నినాదాలు చేశారు. రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 66,309 ఖాళీ పోస్టులను అమలు కానీ నోటిఫికేషన్లతో కాకుండా యుద్ధ ప్రాతిపదికన భర్తీ చెయ్యాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు, ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్,కొల్లిమర్ల రాము, కొండెపు శేఖర్ బాబు, అధికార ప్రతినిధులు సింగు గోపి,షేక్ షుకూర్, కార్యనిర్వాహక కార్యదర్సులు షేక్ రషీద్,బొక్కా లక్ష్మణ్,మన్నెం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతల్లో పెరుగుతున్న అసంతృప్తి

పార్టీ అధిష్టానం తీరుపై గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని టిడిపి నేతల్లో అసంతృప్తి పెరుగుతోంది.పార్టీలో నెలకొన్ని కొన్ని పరిణామాలతో గుంభనంగా ఉంటున్నారు. చంద్రబాబు అరెస్టుకు ముందే కొంత మంది నాయకులు ఈఅంశాన్ని అధినాయకుల దృష్టికి తీసుకువెళ్లాలని ప్రయత్నించారు. అప్పట్లో సాధ్యం కాలేదు. చంద్రబాబు అరెస్టుతో ఏర్పడిన సంక్షోభంతో సీనియర్ నాయకులంతా మౌనం వహించారు. నియోజకవర్గం ఇన్‌ఛార్జీలను కాదని పార్టీతో సంబంధంలేని వారు ఎవరికి వారు తమ కార్యాకలాపాలు కొనసాగించడంపై పలువురు నేతల్లో అసంతృప్తికి దారితీసింది. పార్టీ కోసం ఏమాత్రం కష్టపడకుండా కేవలం డబ్బు ప్రాతిపదికన అనేక మంది నేతలు రానున్న ఎన్నికల్లో టిక్కెట్‌లు ఆశిస్తుండటాన్ని సీనియర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలు, విద్యా, వైద్య రంగాలకు చెందిన పలువురు ఎన్నికల సమయంలో తెరపైకి రావడం, పార్టీకి కొంత విరాళం ఇవ్వడం, టిక్కెట్లు కోరడం పార్టీకి నష్టదాయకం అని సీనియర్ నాయకులు వాపోతున్నారు. వీరంతా సొంతంగా కార్యక్రమాలు చేసుకుంటూ ప్రస్తుతం ఇన్‌ఛార్జిలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇటీవల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా రావెల గ్రామంలో రాజధాని రైతులతో సమావేశం అయ్యారు. జిల్లా అధ్యక్షులు, తాడికొండ మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌ను కాదని గతంలో అమరావతి రైతుల ఉద్యమాన్ని కించపర్చిన ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం పార్టీలో తీవ్ర చర్చకు దారితీసింది. ఒకదశలో శ్రావణ్‌కుమార్‌ను వేదికపైకి పిలవకుండా శ్రీదేవికి పెద్దపీట వేయడం రాజధాని రైతులలో అసంతృప్తి కల్గించింది. జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న శ్రావణ్‌కుమార్‌కు ఈ సభలో ప్రాధాన్యత ఇవ్వకపోవడం విమర్శలకు దారితీసింది.

ప్రస్తుతం శ్రీదేవికి ఎదో స్థానం నుంచి పోటీ చేయడానికి టిక్కెట్ ఇస్తారని టిడిపి సీనియర్ నాయకుల మధ్య చర్చజరుగుతోంది. ఎన్నో ఏళ్ల నుంచి వేచి చూసినవారికి, ఆకస్మికంగా వచ్చిన వారికి ఇస్తున్న తేడాలపై కూడా అసంతృప్తి వ్యక్తం అవుతోంది. మరోవైపు టిడిపి,జనసేనమధ్య సమన్వయంతో ముందుకు వెళ్లాలని అధినాయకులు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో ఈ పరిస్థితిలేదు. తెనాలిలో నాదెండ్ల మనోహర్ తన కార్యాలయం ప్రారంభంకు మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను ఆహ్వానించ కపోవడం కూడా సమన్వయ లోపాన్ని ఎత్తిచూపింది. 2009 నుంచి తెనాలిలో టిడిపి తరుపున కీలకంగా ఉన్న సీనియర్ నాయకుడు ఆలపాటికి తగిన సమాచారం లేదు. నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి పోటీ చేస్తారని నాలుగునెలల క్రితం పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈవిషయంలో టిడిపి అధిష్టానం నుంచి స్పందన లేదు. ఆలపాటితో ఇంత వరకు అటు టిడిపి అధిష్టానం,ఇటు జనసేన తరుపున ఎవ్వరూ చర్చించిన దాఖలాలులేవు. ఆలపాటి వేచిచూసే ధోరణిలో ఉన్నారు. సత్తెనపల్లి ఇన్‌ఛార్జి,మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణతో కొంత మంది నాయకులు అంటీముట్టన్నట్టుగా ఉన్నా, మరికొందరు సహకరించకపోయినా ఆయన కూడా నియోజకవర్గంలో పట్టు సాధించడం కోసం రోజుకో ప్రాంతంలో పర్యటిస్తున్నారు. చిలకలూరిపేటలో వ్యాపారవేత్త భాష్యం ప్రవీణ్ కొనసాగిస్తున్న కార్యకలాపాలపై మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు గట్టిగా అసంతృప్తి వ్యక్తం చేశారు.దీంతో ప్రవీణ్ అక్కడి నుంచి తప్పుకున్నారు. ఇలాప్రతి నియోజకవర్గంలో ఉన్ననాయకులు, సీనియర్లు పార్టీలో నెలకొంటున్నపరిణామాలపై అసంతృప్తి చెందుతున్నారు.

(ఎ.వి.డి.శర్మ)

19న యుటిఎఫ్ జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

యుటిఎఫ్ గుంటూరు జిల్లా శాఖ 49వ కౌన్సిల్ సమావేశం ఈనెల 19న పొన్నూరు, జెఎంఆర్ కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ తెలిపారు. శనివారం స్థానిక బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాల పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ ఏర్పడి 50 ఏళ్ల పూర్తి చేసుకొని స్వర్ణోత్సవ సంవత్సరంలో జరుగుతున్న ఈ కౌన్సిల్ సమావేశాలు ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నాయన్నారు. రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. నేడు ఉపాధ్యాయ లోకం, విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమా వేశంలో చర్చలు జరిపి, తీర్మానాలు చేస్తామని, భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కుంటామని చెప్పారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఏఎల్. శివపార్వతి, కోశాధికారి ఎండి.దౌలా, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, కె.ప్రేమ్‌కుమార్, మండల బాధ్యులు నర్సయ్య, అన్సారీ, రవూఫ్ పాల్గొన్నారు.

మలినేనిలో ఐఓటిపై ముగిసిన హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య ఇంజినీరింగ్ కాలేజిలో రెండ్రోజులపాటు మేక్ స్కిల్స్ కంపెనీ ఐఓటి టెక్నాలజీపై నిర్వహించిన హ్యాకథాన్ శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఐఎఎస్ అధికారి బి.రామాంజనేయులు, జ్యూరీ సభ్యులు సి.హెచ్.పి.తరుణ్, కెకెఎస్ శశిధరన్, ఎ.రాజేస్ సుంకవల్లి, రాజీవ్ హాజరై విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ మలినేని విద్యార్థినులు తయారు చేసిన ప్రాజెక్టులు నేటి సమాజానికి ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. జ్యూరీ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి, వారితో ఇలాంటి ప్రాజెక్టులు చేయించినందుకు యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో మలినేని అధినేత డాక్టర్ ఎం.పెరుమాళ్లు మాట్లాడుతూ నేటి అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దృష్ట్యా కళాశాల అందించే అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందాలని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి, బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.అప్పారావు, డీన్ పి.రమేష్‌బాబు, సిఎస్ఇ హెడ్ రామస్వామి పాల్గొన్నారు.

విద్యార్థినులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలిస్తున్న మాజీ ఐఎఎస్ అధికారి రామాంజనేయులు